The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.: THURSDAY 27-9-1934

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ భాద్రపద బ॥ ౫ గురువారము ౨౭-౧౨-౪౩ఫ. { సంచిక

మా చిన్న కథ.

ఏమి చెయ్యాలి

మంత్రిప్రగడ వేంకటేశ్వర రావుగారు

నేను బ్రాహ్మణ వంశజుడను. పూర్వాచార పరాయణుండను. అఱువది సంవత్సరముల వయస్సు. నైజాం రాష్ట్రనివాసుడ. సచ్చిదానంద రూపుడగు నాపరమేశ్వరుడు, నేను సుఖముగానుండుట జూచి యోర్వలేకపోలేదు. చక్కని చుక్కలవంటి పుత్రికలను ముగురిని ప్రసాదించినాడు. „వెంబడ దుర్భాకపు బుడుతలు" మనునట్లు ఆ చిన్న బాలికలను చూచుకొనుచు సంతసించుచుంటిని. ఇంతలో కరువు ప్రారంభమయినది తిండికి గింజలు లేవు. పెద్దమ్మాయికి పెండ్లియీడు వచ్చుసరికి పెద్దమ్మ ప్రవేశించినది. చేతిలో దబ్బులేదు; కళాకోవిదుడనై నా చిన్నదానిని కొక ముసలిపాడెకట్టు రు ౨౦౦౦ లు తీసుకొని అంటగట్టితాను. అమ్మగారిగృహప్రవేశం అయ్యగారి గుండుప్రవేశం జరిగినది పిల్లకు వయసు హెచ్చుచున్నకొలది కౌమార్యదశయు బూర్తి కావొచ్చె రహస్యముగా యేమేమో యేడ్పినది కాకపోలు. గర్భము చేయించవలసి వచ్చినది. గర్భవాసమున జనించిన కుసుటచే, సంఘము వెలివేటు వేసినాయని, పాపమువక. మంచుల కై చాకలిమంగలివాండ్లమట్టు తిరిగితిరిగి -ఆవమగుటచే కుడక గుంటూరునకు తీసుకవెళ్లి ఆ నగ్గించుకొని ఇలుచేరినాడ, అయితేమి „ఉప్పుకాచూరుకుంటదా" అన్నటుల దాని పోకడ అది ఎన్నో మారులు కండ్లలో చూచితిని. బుద్ధిచెప్పితి ము దానిపోకు మానినదికాదు. ....

లేదనుకున్నాము అప్రతిష్ట భరింపలేకున్నాను.
ములు చెప్పవీలులేదు, భావిలోపడి చద్దాముఅ
ఏమితోచలేదు ఒకరోజు దీర్ఘాలోచన జేసి
రాయని వెంట్రుకలు తీయించక పోవడముచే
ఘించినందులకే విపరీతబుద్ధి దానికిపుట్టినదే
ఇక్కడనైతే మాకరణంగారు నన్ను వి
ను భీతిచే కాశీయాత్ర వెళ్ల సంకల్పిం
దే శ్లోకముగూడ జ్ఞాపకము వచ్చినది.

దర్శనం పుణ్యాం
పాపనాశనం
సర్వతీర్థానాం
మాతృసాధనం."

విషం" అనుకున్నాను. రెండవరో
లుగురోజులలో కాశీచేరుకున్నా
మేధఘాటునకు వెళ్ళితిమి. ఇంత
ను గావచ్చి „మీలో యెవరైన
రా?" యన్నారు. నా
' తెలియదు. ఆ యు
న్నరే" యన్నది మా
ను.. అ...నేనెం
క్షేత్రమునకు
అవచ్చునా ?
సినది. యీ
కొన్నిశ్లోక
ంగముగా
సమంటూ
ంతోషున
). యీ
నితు ఎ
్యల ?
...

ఈచరిత్ర ఇటులుండగనే రెండవకూతురు పదిసంవత్సరములు వచ్చినవి. సరియైన సంబంధము కనపడలేదు. రోజులు గడచుచున్నవి. పిల్లనుచూద్దామా కలస్యలా యిప్పుడో యింకాసేపటికో అయ్యేలాగున్నది. లోకులు నిందించుచున్నారు. సనాతనధర్మ ముల్లంఘించిన ఏటిలో యిల్లు కట్టుకొనవలెనేవచ్చు"నని ఏమిచెయ్యాలో తోచినదికాదు. యిట్లు కొంతకాలము జరుగువరకు నావేలువిడచిన బావమరది భార్య చచ్చినది. అతడు దబ్బుగలవాడు. నలుగురు పిల్లలున్నారు. నలుబదేండ్ల సం॥ వయస్సు. కొంతమువాకారి. వీడు యినను సరేనని అతనికి ఉత్తరము వ్రాసినాడ. మా అమ్మాయినిచ్చెద చేసుకుంటావా! అని మీపిల్లను చేసుకొనుటకునాకిష్టమే, మువ్వాటికి యిష్టము మీరు బీదకుటుంబీకులుగదా! పెండ్లికగు ఉభయఖర్చులు నేనేభరించెద. అతనికపోయిన మొదటిభార్య కొరకు జేయుటకు సంసిద్ధము"ని వ్రాసినాడు. అంతనాకు పరమసంతోషము కలిగి ... తలోబడ్డ దనుకున్నాను. కూడివమాసములో అన్ననిశ్చయము చేయించితిని. ఈసంగతి మా అమ్మాయికి తెలిపితిని. „ఓ......నేనా పాడుముండాకొడుకును చేసుకోను"అన్నది మా అమ్మాయి! కోప్పడ్డాను. ఎన్నినగలు పెట్టుకొనవచ్చునో తెలుసునా అన్నాను ఎన్ని చెప్పినను జవాబు సున్న. ఈ నిమాటలకేమి. „పిల్లకోక్కెమొగుడు ఉండలేడబ్బు" అనుకున్నాను. ఎట్లాగయితేనేమి. సుముహూర్తమునకు ఆ కొంపా మంగసూత్రం మెళ్లోకట్టించా, వడ్డికొనసుకుంటిని. ....

అదేమి గ్రహచారమో వివాహమయి రెండునెలలు కాలేదు. అచట అల్లుడు స్వర్గస్థుడాట ఇచట మా అమ్మాయి పున్నెతి మగుట తటస్థించినది. ఇప్పుడు మూఢభయమునకు మేరయింతని చెప్పవీలులేకున్నది కాని మా అమ్మాయి సంతోషము చెప్పవలనికాదు. అలంకారములు తక్కువలేవు. ఇరుగు పొరుగువారు „ఏభర్త ఏమయిచచ్చినాడమ్మా" యని అడుగుతే „నాకు భర్తయుంటేనా చావడానికి" అంటుందట. అపవాదములు హెచ్చుచున్నవి. భరించుట కష్టముగానున్నది. ఒకనాడిట్లా అన్నాను. నీవీలాంటి చేష్టలే చేస్తే కత్తితో నరుకుతా, తలగొరిగించుతా, పస్తు పండబెడుతా, జాగ్రత్త. అని ఎన్నో విధముల బెదరించితిని. నాతో నిశ్చయముగా నిట్లన్నది. „ఏమతములో మంచి నేల, తన్నులు గుద్దులు పడనేల ఇదే? చూడు లేచి యితరమతము స్వీకరించి, విహారసుఖముల జూడిగొనెదనో లేదో" అన్నటులనే, నగలతో సహా లేచినది. మా యింటి కెదురుగానున్న మహమ్మదీయునింటిలో ప్రవేశించినది. మూడోనాడే నికాచేసుకున్నది. పాడున్నే లేనేదర్శనం దర్శనమే కాదు, మేను తెచ్చుకునే మంచి పిల్లదానికే పిల్లకొట్టుంది. మావాళ్ళు వెళ్లినప్పుడు ఇలాటి అవమానం భరించాలంటే నాకు చాలా కష్టంగానున్నది.

ఇప్పుడునాస్థితి అధికవిషయములో చక్కగా నుండుటచే నాముద్దులబిడ్డయగు మూడవపుత్రికను „అష్టవర్షా భవేత్కన్య"అను శాస్త్రరీత్యా కన్యాదానఫలము దక్కుటకుగాను ఎనిమిదవయేడు ప్రవేశించగానే చక్కనివాడును, విద్యాభ్యాసకుడును పదిసంవత్సరముల వయస్సుగల కుర్రవానికిచ్చి వివాహముచేసితిని. వివాహమయి అరుమాసము అయినా కాలేదు. ఇల్లుని మూర్ఖామాపమాన వ్యత్యదేశత సోటకెట్టుకొనినది. నాకర్మఫలమేమోగాని మొదటినుండి తుదవరకు దుఃఖమే సంప్రాప్తమగుచున్నది. ఆన్నము పున్నము నెరుగని దాని భావిజీవితమునుగూర్చి నాదుఃఖము చెప్పవలనికాదు ఇంతలో మాగ్రామములో బాలికాపాఠశాలొకటి స్థాపించి నారు పదిమందితో పాటు నేను నాపిల్లను పంపుచుంటిని. చక్కగా చదువుకొనుచుండె నాకెంతో ముద్దనిపించినది. ఇట్లు నాలుగు వత్సరములు గడువ వ్యక్తురాలాయెను. అందరి పిల్లలతో పాటు అలంకారము చేసుకొనుచుండెడిది లోకము నిందించుననుభయము నన్ను పీడించుచుండెను. అంతలో కనాడు నాబిడ్డను దగ్గరదీసి చిన్ని పివ్వు అలంకరించుకొని సుఖపడునట్టి గీత ... తుడిచివేసినాడు ... కావున మా నుకుమ్మా యుంటివి. ... నా న్నా ఈ ప ని స ం ... భ ర్త ల తో కా పు ర ము చే యు చు ... వాండ్లు డెందలో ... కామనిరోవముచేయుట నాకు ఇష్టమౌనా ... ంతోషముపమన ... నా
వా న్నా. మా
మది ...

ములు చొప్పునవివాహమగునదెట్లా! నాతోటివారికి సాధ్యము కావున నవతార్యాలాంగకాదు నాతో ... ఎవరును నే చెప్పలేకున్నా, నాకే తెలుగకున్నది. ఏడ్చినా పిల్లలనిమూలిన దానికైన అనిచుంటినే, అదిమనియుండెడిదాట్లో నాకుసరిగా తెలియదు అంటాను. అతనితో నాలుదనుమైనవ వెంచినదా; నాయార్యకమైనవచ్చినదా; ఏమిలాలుంటాలే ! అటులైన నిది భగవదుద్దేశమనుకొంచవచ్చును. కాని ఆ న్యాయముగా వచ్చెల నిర్బంధ వైధవ్య మనుభవించవలసినదనికాసించెదరు ఇదిమానుద్యాయముకాదు. సుగుణవంతుడును సురూపుడునగు వరునొకనివిచారించి వివాహమొనర్చివివాహము జేసి కీర్తికాములుగండు. లేదు ఇహపరసుఖముల దూరులగునరేమోయని వాతలంత్రు" అనినవినయముగా ఖతిమాలు చున్నారు. ఇట్టి వినషు పరిస్థితులలో నేనేమి చెయ్యాలి

నీకెక్కడ పనిలేదు!

(వసంతుడు)

నేనొక సామాన్యపు పల్లెటూరి నివాసిని. మా తల్లిదండ్రులు పూర్వాచార పరాయణులు. అయినను నన్ను నిరక్షరకుక్షిగా నుంచక కొన్ని సంవత్సరములవరకు పల్లెటూరి పాఠశాలయందు విద్యాభ్యాసము చేయించిరి. నా దురదృష్టమేమోకాని నీ ఉపాధ్యాయులవారైనను తానువచ్చిన వెంటతిరిగిరాకముందే మాగ్రామము వీడిపోవుచుండువారు. ఇందువలన నావిద్య గానుగకు కట్టబడిన ఎద్దుప్రయాణము మాదిరి అభివృద్ధి నొందుచుండెడిది. కారణ మదియేమోపునరేమో, నాకు అక్షరాభ్యాస మయిన పిదప ఒక పుస్తకమును మొదలుపెట్టి సంవత్సరములోపలనే పూర్తి చేయించిరికాని నా కర్మవశాత్తున రెండవపుస్తకమును ఆరంభము చేయకముందే మాతల్లోపాధ్యాయుడు ప్రవేశించి నన్ను బరీక్షించి „ఏంచదువు వెధవ చదువు ఏడ్చినట్లె ఉన్నదని" తిరిగి మొదటిపుస్తకమున్నే ప్రారంభము చేసిరి. సరే. ఈసారి సులభముగా చదువవచ్చునని మరింత యుత్సాహముతో ఆరుమాసములలోనే చాలాభాగము చదివితిని. పుస్తకము సమాప్తమగుటకు పది–ఇరువది దినములు ఉండెనో లేదో, ఇంతలో మరియొక క్రొత్తయుపాధ్యాయులవారు విచ్చేసిరి వారును పైవారివలెనే అదేపుస్తకమును చదివించ మొదలుపెట్టిరి.

విద్యవిషయమయి పాపము, మాతండ్రిగారు ఎన్నడు విచారించినవారుకారు, వారు ప్రతిదినము ఉదయమే ఇంటినుండి బయలుదేరి చక్కగా చావడికివెళ్లేవారు. అచ్చటికే వ మంగలి వచ్చి దంతధావనముచేయుచు కొలువుదీర్చి యుండేవారు. వీరే పంచాయతి పరిష్కారములు చేయువారు. కావున వారివద్దకి ఎన్నియో చిల్లరవ్యాజ్యములు వచ్చుచుండెడివి. పచ్చినవారి నన్నిటిని తీరుకొనకుండ పేరుప్రతిష్ఠలు పోనివ్వకూడదని అందరి సలహాలప్రకారము ఏదోఒక తీర్పుచేయుచు ఝామున్నరపొద్దువరకుగడిపి తిరిగి ఇంటికివచ్చి ముఖప్రక్షాళనము గావించి పొలమునకువెళ్లి అచటిపనులు చూచుకొని యామద్వయమువరకు గేహము ప్రవేశించి భోజనాదికృత్యముల గావించి మరల సభదీర్చి కొత్తకొక్కిన వ్యాజ్యములకై తగు సామగ్రులను సమకూర్చుకొనుచుండువారు ఇదివారికి ప్రతిదినము ఆచారమై యుండెడిది. ఓహో! క్రొత్తకప్పి అడవిలోపడినట్లు నేచెప్పబోవునదేమి? ఈవ్యాఖ్యానమేమి! ఉన్న సంగతి కనుక చెప్పుకొచ్చాను. పోనిండు. ఇక ప్రయాణము సాగింతము:

నాచదువుపల్లెలో చదివినదే మరలమరల చదువుచు నేను ౧౦–౧౧ వత్సరములవరకు నాల్గవతరగతి పుస్తకము చదువగలవాడనైతిని, సామాన్యపు పాఠశాలకావున పై తరగతి లేనందువలన, కొంతకాలము వ్యర్థుడనై ఇంటియుందే పడియుంటిని. ఇట్లు కొన్నిదినములైనపిదప విద్యవిషయమయి నాకు చాలావిచారము కలిగి ఒకనాడు మా నాన్నగారితో విద్యనభ్యసించుటకు పట్టణాసమునకు పంపుమని వేడుకొంటిని. ఈమాటలు పూర్తిగా నానోటినుండి వెళ్లెనోలేదో, అపరిమితాగ్రహపూరితులై నాకు ఇటు చెప్పిరి. „నీవు గొప్ప గాచదువుకొని చేయునోకరేమి? బస్తీకి వెళ్లి పోకిరిసహవాసముపట్టి తిరుతీరువేషములతో బజారులతిరుగుటతప్ప మరొకపనిలేదు ఇక్కడనేకుండి ఎవరో భూమునో, పట్వారిగిరియో నేర్పుకో మనకు బస్తీచదువులెందుకు? ఇంట్లోకూర్చొని హాయిగాపట్వారిగిరిచేస్తూ మహారాజుగా ఉండవచ్చు వచ్చినచదువుచాల్లో" అని ఇంకెన్నియో ఉపన్యాసాలిచ్చిరి ఇదొకధగా అవుతుందని స్పష్టముగా వ్రాసినాను. పై మాటలువిరగానే నా మనస్సునందు దావాగ్నివలె ఉత్సాహము కలుగు కత్తితో నరికినట్లు తకలమయ్యెను బస్తీకి వెళ్లి విద్యనభ్యసించుటకు ఎన్నిప్రయత్నములు చేసినను వెలమిడిలో నెయ్యి వ్రేల్చినట్లయ్యెను. ఇక చేయునదేమియులేక నా గురువుగారియింటియందు ... టకే ...

రాయచూరులో క్షామభయము

ఎలెక్ట్రిసిటి భవననిర్మాణము ముగియుట

రాయచూరు; ౨౮-౯-౧౯౩౮:—

శ్రీ ఆర్. కె. వి. గారు ఇట్లు వ్రాయుచున్నారు:—

శీతోష్ణములు

క్రితమువలెనే యీ సంవత్సరము వర్షములు కురియలేదు. రాయచూరుకు సుమారు రెండు మైళ్లదూరమున నున్న రాంపూరు వ్యవసాయ ఫారము వద్ద కొలిచిచూడగా నేటి (౨౬-౯-౧౯౩౮ వరకు కురిసినవర్షము ౧౧.౩౦ అంగుళములు మాత్రమే యుండెను. కొలమానమును మాత్రము వర్షము మొత్తము మీద అంతటను చక్కగా నేకురిసినట్లు పరిశీలించినచో కనబడుచున్నది. అయితే కురిసినవర్షము తగినకాలములో కురియలేదు. అదియునుగాక స్వల్పముగను అవసరమునపుడెల్ల ఒకరీతిగ కురిసియుండలేదు. అందువలన ఆవర్షము కురిసియు నిష్ప్రయోజనమైనది. జొన్న, సజ్జపైరు వృద్ధికి రావలసినవి యెండిపోవు సూచనలతో నున్నవి. కష్టకాలము! ఈసారి మాన్సూనులలో ఎక్కువవర్షము ౫ అంగుళములు; ౨౮ మహాలక్ష్మీ (౨౦-౭-౧౯౩౮) నాడు కురిసిన యింతవర్షము తెలుపక ఈసారిమాన్సూనులో కురియలేదు. జరిగిన ౧౫ రోజులనుండి యేమాత్రము కురిసినవర్షము లేదు. ప్రతిరోజు గాలి విసరుచుండుటచే పై రాళ్లు చక్కగా నుంటున్నది. అయినను ఈశాన్య ఋతుపవనములవల్ల ఏమైనను కొంచెము వర్షము కురియునేమో యనునాశగలదు. ఇట్టియాశ భంగపడినట్లు వర్షము కురియక పోయినను, కురిసినను చాలినంత లేకున్నను, కరువు రావచ్చునని భయపడుచున్నారు. భాగ్యవశమున పశువ్యాధిమాత్రము లేదు.

రాంపూరు యక్స్పరిమెంటల్ ఫారం

ఈ యుపయోగకరమైన వ్యవసాయపుఫారము జి. యస్ కృపాకర్, బి. ఏ. డి. ఏజి, (రాయల్ నాజం, జివాయత్) వారి సమర్థమగు నిర్వహణక్రింద పనిచేయుచున్నది. ఫారములో నిరుద్యోగులు ప్రత్యేకపాఠములను సిద్ధము చేయుటయందు మున్నతులైయున్నారు. ఫారమంతయు శుభ్రముగాను, తీర్చబడినట్లున్నది. నవీనవిధములగు వ్యవసాయపుపనిముట్లతో నిపుణులగుపనివారిచే చక్కచేయబడినది. తనభూములను, తనఆర్థికస్థితిని ఇంకను యెంతో బాగుచేసికొనవలసియున్న రైతు ఈ ఫారమునుచూచి ఎన్నియో విలువగల విషయములను నేర్చుకొనవచ్చును.

అమెరికాలో వ్యవసాయ విషయమున మంచిశిక్షణము నుపొందిన డాక్టరు అమీరలీఖాన్, బి. ఏజి, పి. ఎచ్. డి గారు ఈఫారం మేనేజరుగా పనిలో చేరియున్నారు.

తోటపనుల సంబంధమగు శాఖ జగన్నాథరెడ్డి, బి. ఏజి గారి నిర్వహణలోనున్నది. ఇసుకనేల ఎంతవరకు తోటలకు బాగుగా సేకవబడుచున్నది.

సదర్ నాజం జిరాయతీ గారు త్వరలో రాంపూరు ఫారమునకు తమ దర్శనము దయచేతురని తెలియుచున్నది.

రాయచూరు పవర్ హౌసు

రూ ౫౦౦౦౦ ల ఖర్చుతో ఒకగొప్పరాతి భవనము రాయచూరుజిల్లాకు నియమింపబడిన పి. డబ్ల్యు. డి. యక్జిక్యుటివ్ యింజనీరగు యం. యల్. సాబెరియాఖుఫ్, బి. యస్ సి. (ఇంగ్లండు) గారి నిర్వహణక్రింద బహునేర్పుగా కట్టబడినది. భవనము బహుగొప్పగానున్నది. యలెక్ట్రిక్ సప్లయి యంత్రమును స్థాపించుటయు ముగియుచున్నది. శీఘ్రముగా ప్రథమ పరిశీలన చేయగలరని అనుకొనుచున్నారు. ఇంగ్లండు యూనివర్సిటీనుండి గొప్పపట్టముల బొందిన మహమ్మద్ ఎం. పీసు గారు యలెక్ట్రిక్ సూపరింటెండింగు యింజనీరు. వారు యలెక్ట్రిసిటీ ఏర్పాట్లలో చాలశ్రద్ధ గైకొనిరి.

ట్రైనింగు అధికారుల పరీక్ష

బందోబస్తు ట్రైనింగు పొందుచున్న నూలు అధికారుల పరీక్ష ౨౫ ఆబాను నాడు జరుగును.

మేకన్జీగారు

వీరు ౧౯ ఆబాను నాడు దారుతర్జుమా భాషాంతరీకరణ గ్రంథకార్యాలయము''ను పరిశీలించిరి. ఇంగ్లీషుగ్రంథములు ఉస్మానియా విశ్వవిద్యాలయముకొరకు వీరు ఉర్దూలోనికి మార్చుచుందురు.

ప్రభువుగారి జన్మోత్సవము

ఈసంక్రమీదు మొహల్లాలసకలవారు దీనిని జయప్రదముగా జరుపు సన్నాహములు చేయుచున్నారు. ఆసఫీధ్వజము ఎగురవేయదలచి దీని ఎగురవేయుటకు సెలవుఆవసరము లేదనియు అందరును వాడవచ్చుననియు తెలియుచున్నది.

స్థానిక వార్తలు

ఖురాను ప్రచారమునకు క్రొత్తపత్రిక

ఫ్రాంకు వరల్డులను

పేరుతో నొక త్రైమాసపత్రికను ప్రభుత్వమువారు ప్రకటింప ననుజ్ఞయిచ్చియున్నారు. ,,ఖురాను'' గ్రంథప్రచారకసంఘము వారివలన ఆపత్రిక నడుపబడును. ప్రతిసంచికకు వెల రు ౧.

గోలకొండ దినపత్రికకు ఖ్రవాయి

గోలకొండ పత్రికను దినపత్రికగా ప్రకటించుటకు ప్రభుత్వమువారిని పత్రికాసంపాదకులు ప్రార్థించుచు దరఖాస్తు పంపుకొనిరి. మంజూరియియ్యజాలమని ప్రభుత్వమువారు నిరాకరించిరి.

ఉస్మానియా కళాశాలలకు సెలవు

అడ్డిగమెట్టునకు కళాశాలలు మార్చబడుచుండుటవలన ౨౧ ఆబాను నుండి ౧ అజూరువరకు కళాశాలకు సెలవైనది. ౨ అజూరునుండి కళాశాలలు అడ్డిగమెట్టులో తెరువబడును.

అలీగడ్ టెనిసుజట్టు

మహమ్మదీయ విశ్వవిద్యాలయము, అలీగడ్ ను సంబంధించిన ఈజట్టు ప్రస్తుతము మననగరము వచ్చియున్నది. వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయపు జట్టుతో పోటీ సల్పెదరు.

"కర్నలు" పదవి యిచ్చినందుకు సెలవు

నవాబ్ ఖుదరత్ నవాజ్ జంగు బహదరు (నజ్మెజమియ్యతు నాజిము) గారికి ,,కర్నలు'' పదవి అనుగ్రహింపబడినది ఈసందర్భమున వీరు పుష్పమాలా అలంకృతులైరి. ఆనాడు సగము దినము సెలవు వారి కార్యస్థానమువారికి దొరికినది.

హైదరాబాదు స్కౌటు బోలురు

వీరిక్యాంపు (శిబిరము) కోటపల్లియను గ్రామములో ౮ ఆబాను ౧౦ పి ౧౩ ఆబానువరకు ఏర్పాటుపబడినది. ఇది పాఠశాలల ఉపాధ్యాయులకొరకు ఉద్దేశింపబడినది. వీరికిశిక్షణ యోగముగ ధ్వజగనము జరిగినది. పలువురు అధికారులు వచ్చి చూచిరి.

అడ్డిగమెట్టుకు మోటారుబస్సులు

విద్యార్థులకు మంసనగరమునుండి అడ్డిగమెట్టుకు విశ్వవిద్యాలయ సంస్థలకు ప్రతిదినము వచ్చిపోవుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. ఇవి ౧ ఆబాను నుండి అమలులోనికి రాగలవు.

పురాణ ప్రవచనము

ప్రతిదినము సాయంత్రము ౫½ గంటలనుండి గౌలిగూడెము రామమందిరములో శ్రీమాన్ యతిరాజాచారి జాగీర్దారుగారు పురాణము చెప్పెదరు.

కమాండరు బిరుదు

నవాబ్ ఖుసురతు నవాజజంగు బహదరుగారికి ,,కమాండరు'' బిరుదును ప్రభువుగారు అనుగ్రహించినారు.

అరబ్బుల రాయబారి

మనరాష్ట్రములోని అరబ్బుల హక్కులను రక్షించు విషయమున నొక రాయబారము ప్రధానమంత్రి వద్దకి పోవున్నట్లు తెలియుచున్నది.

రూ ౫ ల త్యాగము

ఔరంగాబాదు నూరా శాలీమారు సదరు మెంహక్ మెము సాకు సర్కి పాఠశాలలోని ఒకపేద విద్యార్థికి నెలకు రూ ౫ ల చొప్పున మూడు సంవత్సరములవరకు విద్యార్థి వేతనము ఇచ్చెను.

,,రహబరె దక్కన్ పత్రిక'' దృష్టిలో యిది గొప్ప అనుకరణీయమగు త్యాగముగా గాన్పించి అసాధారణ ప్రశంసకు పాత్రమైనది.

రామమోహనరాయ వర్ధంతి

బ్రహ్మసమాజ స్థాపకులగు రాజారామ మోహనరాయల వర్ధంత్యుత్సవము ౨౨ ఆబాను గురువారమునాడు సాయంత్రము ౬½ గంటలవేళ జరుగును. శ్రీయుతచంగావర్తుల యెం. ఏ. గారు ఉపన్యాసము సల్పెదరు. రెవరెండు ఫిలిప్సు. ఎం. ఏ. గారధ్యక్షతవహింప దయతో నంగీకరించిరి. అని బ్రహ్మసమాజ కార్యదర్శియగు శ్రీయుత నిత్యానందగారు ప్రకటించుచున్నారు

రేడియో కార్యాలయము

నగరములోని ఈ కార్యాలయమున అర్ద్రమ్‌స్ట్రాంగు సదరుసాజిము కొత్వాలిగారు ౧౯ ఆబాను నాడు రాత్రి౧౦ గంటలకు వెళ్లిచూచిరి.

ఫుట్ బాల్ షోమ్యాచ్

కాచీగూడెము స్టేషను సమీపమున ౨౨ ఆబాను గురువారమునాడు సాయంత్రము ౫ గంటలవేళ స్టూడెంట్సు అథ్లెటిక్ క్లబువారు, తిరుమలగిరి బ్యాటరీక్లబ్బువారితో పోటీగా ఆడెదరు.

సికింద్రాబాదు ప్లేగు

౨౩ సెప్టంబరువారికి ఇచ్చట మొదటినుంచి వ్యాధిగ్రస్తులగువారిసంఖ్య ౩౧, చనిపోయినవారి సంఖ్య ౨౪.

అలీగడ్ జాగ్రాఫికలు సొసైటీ

(భూగోళ శాస్త్రసంఘము)

వీరిటీవల నగరమునకువచ్చి సిటీకాలేజ హాష్టలులో బసచేసి యున్నారు.

వనియంబాడీ రాయబారము

వీరు ౨౧ ఆబాను నాడు మద్రాసు తిరిగి వెళ్లిరి.

పంచదార కమిటీ

నిజామాబాదు పంచదార కర్మాగారమును గురించి వ్యవహారము సందర్భమున కౌన్సిలుహాలులో ఒక కమిటీ సమావేశమగుననియు దానిలో పంగల్లు సూబేదారుగారు నిజామాబాదు అవ్వలుతాలూకుదారు పాల్గొనెదరని తెలియుచున్నది.

సహకార కాన్ఫరెన్సు

నగర సహకారసంఘముల కాన్ఫరెన్సు [మహాసభ] సోమవారము ౧౩౪౮ ఫసలి మొదటివారములో జరుగగలదు. ప్రారంభకార్యముల నాలోచించుటకు శుక్రవారము ౨౩ ఆబాను నాడు సమావేశము జరుగును.

మద్రాసు క్రికెట్టుజట్టు

అక్టోబరు మాసారంభమున నిజట్టు హైదరాబాదుకు రానున్నది. వారితో హైదరాబాదులోని అనేకజట్లు పోటీ చేయబోవుచున్నవి.

శ్రీశ్రీ రాణీగారు

మ. శ్ర స్వస్థనరాణీగారు ౨౩ ఆబాను శుక్రవారమునాడుదయము, ౭ గంటలవేళ ఔరంగాబాదునకు వెళ్లనున్నారు ౨౩ ఆబాను నాడు రాత్రియే కాచిగూడెము స్టేషనుకు దయచేసి స్పెషలు ట్రైనులో నెరవాంగాబాదరట

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ భాద్రపద బ॥ ౫

గురువారము

రైతుల మొఱలు.

ఈ సంవత్సరము మ. ఘ. వ. నిజాం గారి ప్రభుత్వమువారు భూమి శిస్తులలో నొసగిన మాఫీలవలన రైతులు ఆర్థిక దుస్థితిని దాటుకొనవచ్చునని యూహింపబడినది. ప్రభుత్వమువారు ఆశించుటయేగాక రైతులును ఆమాఫీలతో చాలవరకు సంతోషించియుండిరి.

ఈనెలతో సంవత్సరము ముగియుచున్నది. క్రొత్త ఫసలీ ప్రవేశింపనున్నది. అప్పుడే రైతులు క్రొత్త ఫసలీయొక్క భూమిశిస్తులను ఏవిధముగ తీర్చవలయునాయని ఆందోళన పడుచున్నారు. కాలపరిస్థితులు ప్రతికూలములై రైతుల శ్రమను నిరాశపాలు జేయుచుండుటచే వారిహృదయావేగము అంతకంతకు అధికమగుచున్నది. వారమునకు వారమునకు స్టేటిస్టిక్సు శాఖవారి నుండి వచ్చు కాలమాన వివరములను చదివినను జిల్లాలలో మా విలేఖకుల వద్దనుండియు మఱియితరులనుండియు వచ్చు నివేదికలను గమనించినను, ఆశకు అవకాశము లేదు. ఇంతవరకు అనేకప్రాంతములలో వర్షము కురిసినదిగాని, అది లాభముకన్న నష్టముచే యెక్కువ కలిగించినది. కారణమేమనగా, ఈవర్షము సాధారణముగా అన్నిచోట్లను అవసరమునకు తగినంత మట్టుకు కురియలేదు. కొన్నిచోట్ల అతివృష్టివల్లను, మఱికొన్నిచోట్ల చాలినంతవర్షము లేకపోవుటవల్లను పైరుకు నష్టముకలిగినది. కురిసినంతవరకైనను సరియైనకాలమునకు రాలేదు. పైర్లు అనేకచోట్ల వాడుముఖము చూపుచున్నవట! కాబట్టి ఈసారి రైతులు, ఏమాత్రము పంటనో [illegible]శిస్తుయేవిధముగ చెల్లింతుమా [illegible]దేవుడా, యని యిప్పటినుండియే ఆందోళన పడుచున్నారు. ఇదివరకు పంటలు ఒకమోస్తరుగ అధికాందోళనకు అవకాశమీయకుండినను, ధరలు లేనందువల్ల మాఫీలు అవసరమైనవి. ఇప్పుడు పూర్వముకంటె ధరలు మంచిస్థితికి రాకముందే పంటలుకూడ సందేహస్థితిలో బడుచున్నవి. కాబట్టి రైతులు రానున్న సంవత్సరమునకుగూడ ఇదివరకువలెనే అవసరమైనవరకు మాఫీలను దయచేసి తమను కష్టములలో పడకుండ కాపాడవలెనుగాకయని ప్రభుత్వమువారిని వేడుచున్నారు.

ఈ సారి మ. ఘ. వ మన ప్రభువుగారి జన్మోత్సవము జరుగనున్నది దయామయులగు ప్రభువుగారికి యిట్టి సంతోష సమయమున — యిపుడు భయస్థితిలో [illegible]నుండు రైతుల హృదయములు మేఘముక[illegible]చూచుచున్న చాతకపక్షులవలెనుండును. కాబట్టి వారి కష్టములేవో ప్రత్యేకాదరముతో కనుగొని వాటిని తీర్చుటకు ఆజ్ఞలొసగవించి, ప్రభుత్వమువారు ఈ సమయమున రైతులను సంతోషపెట్టుటయుచితము.

ఇప్పటి బందోబస్తు విధానమున్ను, శిస్తు విధానమున్ను తగినంత తృప్తికరముగ లేవు. బట్టి ప్రస్తుతవిధానములను సవరించి ఇకమీదట రైతులు అందరికంటెఎక్కువగ ప్రభుత్వభారముచే కుంగకుండునట్లుక్రొత్త అధ్యాయము ప్రారంభించుటకు రానున్న రజతోత్సవ సదవకాశమును వినియోగింప బడినచో ఈఉపకారమునకు రైతుజనమెల్ల మనప్రభుత్వమువారిని, ప్రభువుగారిని, వారి రజతోత్సవమును సర్వదా స్మరించుచుండగలరు.

ఇందూరుసంస్థానమును చూడుడు. ఈ సెప్టంబరునెల ౧౯ వ తేదినాడు ఇందూరులో ఆసంస్థాన ప్రభువగు హోల్కారుగారి ౭౭ వ జన్మదినోత్సవము జరిగినది. సాయంకాలము దర్బారులో ప్రభువుగారు భూమిశిస్తులలో కొంతభాగము మాఫీచేయబడినట్లు ప్రకటించిరట. ఆ వార్త స్థలాంతరముననున్నది.

మనరాష్ట్రములో యిదివరకే మాఫీలు అధికముగా నొసగబడియున్నవి కాబట్టి మరల యిపుడొసంగుట సాధ్యపడదని ప్రభుత్వమువారు తలచెదరేమో? ప్రభుత్వమువారికి రైతునుకాపాడవలెనను శ్రద్ధ యెక్కువగ నున్నచో వారు అవసరమైనంత మాఫీలను అనుగ్రహించి అందువల్ల ప్రభుత్వాదాయములో కలుగగలలోటు పెద్దజీతములనుండి పరిపూర్తి జేసికొనుట ధర్మము కాదా? గొప్ప అధికారులును యితరులును ఎవరుగాని యిందలి ధర్మమును కాదనరనియే [illegible]మాగట్టి నమ్మకము.

కలకత్తా ఫైనాన్సు అండు ఏజన్సీ సిండికేటు లిమిటెడు.

సికింద్రాబాదు (దక్కన్)

ఈకంపెనీ అఖిలభారతీయులచే గొప్ప దేశభక్తుడుగ పూజింపబడు కీర్తిశేషులగు శ్రీయుత సేనుగుప్తగారి యాజమాన్యమున ౧౯౩౦ వ సంవత్సరమునస్థాపింపబడెను.

ఈజీవితమునందు ఒక్కొక్క సమయములో ఒక్కొక్క అవసరమునకు తగినట్లుఖర్చువచ్చుచుండును. బీదలు ఇట్టిఖర్చులకు లోనైనపుడు వారిస్థితి తారుమారగును. ఇట్టిఖర్చులను ధనవంతులతోపాటు బీదవారును దాటగల్గునట్లు చేయుటకై సదుపాయములను ఏర్పరచుట ఈకంపెనీ యొక్క యుద్దేశము. ఈకంపెనీలో బ్యాంకింగు, ఇన్షూరెన్సు, సహకారము—ఇట్లు అనేక శాఖలున్నవి.

బ్యాంకింగు శాఖలో డబ్బు దాచిపెట్టువారికి ఆడబ్బుపై మంచివడ్డీ యొసంగబడుచున్నది. అత్యధికమైన వడ్డీ రేట్లచే బాధపడు వారినిరక్షించుటకై తక్కువవడ్డీపై అప్పులనిచ్చి వాటిని చిన్నచిన్న నెలవాయిదా మొత్తములుగ తిరిగి పుచ్చుకొను ఏర్పాట్లను ఈకంపెనీవారు చేసియున్నారు. పెండ్లి, ప్రసవము, విద్య, ఉద్యోగము, మరణము,—మొదలగు ఖర్చులకు ముందుగా ద్రవ్యమును దాచిపెట్టు యేర్పాటు నొకదానిని ఈకంపెనివారు చేసియున్నారు. ఇది సహకార పద్ధతిపై నిర్వహింపబడుచు మధ్యతరగతి వారికని గొప్ప వరప్రసాదముగ [illegible]న్నది ఈపద్ధతి ప్రకారము నెలకు రూ౧ [illegible]న చందాతో సభ్యులు చేర్చుకొనబడుదురు. దీనికి కార్డు యిన్సూరెన్సు అందురు.

ఇన్షూరెన్సుశాఖ వేరేగలదు. ఇందులో [illegible]మొదలుకొని రూ[illegible]వరకు తక్కువ [illegible]తోకి పట్టాలు జారీచేయబడును. ఇందువల్ల [illegible] ను పొందవీలగుచున్నది.

ఈకంపెనీవారు తమసభ్యులకు ఉచితముగ వైద్యసౌకర్యముల నొసంగువర్పాట్లను గావించియున్నారు. ఇండియాదేశములో మరేకంపెనీగాని యిట్టిఏర్పాట్లను జేసియుండలేదు.

ఇప్పుడీ కంపెనీ ప్రధానశాఖలు బొంబాయి, ఢిల్లీ, రంగూను, డక్కా, సంయుక్తరాష్ట్రము, మధ్యరాష్ట్రము, లాహోరు, మదరాసులలో గలవు. ఒక్క దక్షిణ హిందూస్థానములోనే కంపెనీకి ౯ డివిజనల్ శాఖలును ౨౦ జిల్లా కార్యాలయములును, ౩౦౦ మంది ఉద్యోగులును కలరు.

ఈకంపెని యింతవరకు ౫౦౦ కు మించి పట్టాలను కార్డులను జారీచేసినది. పట్టాదార్లకు ౭౪ క్లెయములు చెల్లింపబడినవి. సభ్యులకు ఋణము లొసగబడినవి. కంపెనీ ప్రారంభమై ౫ యేండ్లు మాత్రమే యైనను, కంపెనీయొక్క ఆస్తి యిపుడు రూ ౫౦౦౦౦ లకంటె యెక్కువగానేయున్నది.

కంపెనీవారు తమ, సభ్యుల క్లెయములు మొదలైనవాటిని త్వరలో పరిష్కరించ గల్గుటకు గాను సికింద్రాబాదులో ఒకశాఖను తెరచినారు.

కంపెనీయొక్క ప్రధానకార్యాలయమును యిన్షూరెన్సులో సమర్థులును మంచి అనుభవమును గలవారునగు యస్. యస్. బెనర్జీగారు నిర్వహించుచున్నారు. దక్షిణ హిందూస్థానమంతటను శాఖలనన్నిటిని నడిపించు కార్యాలయమును ౨౫యేండ్లఅనుభవముగల టీ. యస్. ఆర్ అయ్యంగారు నిర్వహించుచున్నారు.

ఉత్తర సర్కారులకును, మ. ఘ. వ. నిజాంరాష్ట్రమునకును అధికారముగల కేంద్రకార్యాలయము బెజవాడలో సి. వి. గోపాలరావు ఏ. యం. ఐ. బి. ఇ గారి నిర్వహణలో నున్నది. సికింద్రాబాదు ఉపశాఖను టి. హనుమంతరావు, బి. ఏ. గారు నిర్వహించుచున్నారు. వీరు గత పదినెలలనుండి బెజవాడలో జిల్లా మేనేజరుగ ఈకంపెనీలోనే పనిచేసియున్నారు.

కంపెనీవారి క్రమాభివృద్ధియు కంపెనీయందు జనులకుగలవిశ్వాసమున్ను—సికింద్రాబాదుఉపశాఖను ప్రారంభించవలసిన అవసరమువల్ల వేరుజావగుచున్నది. కంపెనీవారు సేనుగుప్తగారి అకళంకసేవను ఆదర్శముగ నుంచుకొని పనిచేయుచుండుచో జయమంతయు వారిదిగనే యుండగలదు భగవంతుడు అట్టిజయమును సమకూర్పుగాత.

పురుషునితో భోగించిన నేర...

హైకోర్టులో జూరీవిచారణ

హైకోర్టులో నవాబ్ నాజిర్ యార్ జంగుబహద్దరు న్యాయమూర్తియొుట నొక అభియోగవిచారణ ఆరంభమైనది. ఇదిజూరీ పంచాయతిదారుల పద్ధతిమీద విచారింపబడుచున్నది ఈ నేరమున నిందితుడు నవాబ్ హుసేన్ అనువాడు. ఇతడు తిలావతలీ అనువానిని హత్యచేసెనని పోలీసువారి నేరము సంగతులు చాలామటలోనిట్లు [illegible] చెప్పబడిన [illegible] తిలావతలీ నవాబుహుస్సేనుఅనువానిని వానిమిత్రులైన [illegible] హితులను త్రాగుటకై ఒకపాలములోనికి ఆహ్వానించెను. ఆసందర్భములో తిలావతలీ [illegible]వాడు నవాబుహుస్సేను అనువానితో ప్రకృతివిరుద్ధమగు సంభోగమునకు సిద్ధపడెను. నవాబ్ హుసేన్ ఆగ్రహవశుడై జంబ్యాతో తిలావతలీని పొడిచి చంపెను

దీనిలో [illegible] మంది జూరీలున్నారు, వీరిలో ఆర్. ఆర్. గోపాలంగారు, లక్ష్మీనారాయణగారు అనునిద్దరు కొత్తపరిశోధను మహమ్మదీయులు కలరు.

కరోడేరి [illegible]లలో తప్పుసృష్టి

ముషీరాబాదులోని చర్మపుకార్ఖానాకు సంబంధించిన అబ్దుల్ వాహాబు, మహ్మద్దనుఅను నిందితులపైన వచ్చిన అభియోగములో గవలబాన్ వారు తీర్పు ఫౌజ్దారీ బ్దాలో అయినది. మొదటివానికి ౧సంవత్సరము రెండవవానికి ౯ నెలలు శిక్షవిధించిరి. ఈతీర్పులో కరోడ్గిరిమహకమా మురాసిలా ఉల్లేఖించబడినది ఈమహాకమాకు తప్పుసృష్టిజాల్సాజీవలన సుమారు ౧౩వేల రూపాయల నష్టమైనదట;

జాలీ తప్పుసృష్టి మురాసిలా

ఒకఖైదీని విడిపించుటకై జాలీమురాసిలా సిద్ధపరచిన నేరము స్పెషలు మేజస్ట్రేటుకోర్టులో వచ్చెను. ఒకనిందితుడు విడుదలచేయబడెను. రెండవవాడు జాడలేదు

ఆసఫీధ్వజమును ‹‹రహాబరేదక్కన్››సిఫారసుచేయుట

దీనినిగూర్చి మీరుమహల్లాల సభలో శ్రీయుత కృష్ణస్వామిముదిరాజుగారు చేయించిన తీర్మానమును ప్రభుత్వమువారు అంగీకరించుట మంచిదని రహాబరెదక్కన్ పత్రిక ౧౯ అగోష్టు నాటి పత్రికలో ప్రధానవ్యాసము ప్రకటించినది

బ్రతికినన్నాళ్లు జీతము

ఖురాసానుదేశపు కాపురస్థుడగు గుల్ అహమద్ యొక్క వితంతువుపేర నెలకు యిరవైఅయిదు రూపాయల జీతము పోషణార్థము యిచ్చుటకు మ. ఘ. వ. ప్రభువుగారు అంగీకరించిరి

ప్రధానమంత్రి యౌదార్యము

షీరాజు [పారసీదేశము] కాపురస్థుడగు మహమ్మదు షారీపేర నూరురూపాయలు కల్దారు అనుగ్రహింపబడినవి.

లాహోరు [పంజాబు] నివాసియగు తాజుద్దీన్ జరీఖ్ అంగారికి నూరుకల్దారు రూపాయలు సహాయముఇవ్వబడినవి మయ్యమహానేటుకు [illegible] రూపాయలు యిచ్చిరి ఇవియన్నియు ప్రధానమంత్రిగారంగీకరించిరి

అఖిలభారత బంగారు కప్పు పోటీ

ఈక్రికెట్టుపోటీ ౨౯వంబరు నుండి ౧౫నవంబరు వరకు జరుగును. ఆటలుప్రతిదినము ౧౧ గం౦॥ ఆరంభమై ౫½గంటల వరకు జరుగుచుండును.

భోగము స్త్రీల హత్య

ఈయభియోగము సెషన్సుకు అప్పగించబడినది.

డ్రాయింగు (చిత్రలేఖన) పరీక్షలు

బొంబాయి ప్రభుత్వమువారేర్పరచిన ఈక్రింది పరీక్షలు హైదరాబాదునందు జరుగును స్త్రీలకొరకు పెంటుకనాంపల్లి ఉస్మానియా కాలేజిగా ఏర్పరుపబడినది.

[౧] ఎలిమెంటరీగ్రేడుపరీక్ష· సోమ మంగళవారములు ౧౦-౩౦ బజెపగలు ౧౨గంటలనుండి దినమునకు రెండు ప్రశ్నపత్రములు

[౨] ఇంటర్మీడియేటుపరీక్ష బుధ గురు శుక్రవారము లు ౧౦-౩౦బజెపగలు ౧౧ గంటలనుండి

మీదిలో మొదటిపరీక్షలో బాలికల [illegible] పాఠశాలలనుండి ౧౨గురు విద్యార్థులు పాల్గొనుచున్నారు.

వక్తృత్వపుపోటీ

[illegible] కాయస్థసంఘమువారేర్పరచిన ఈ పోటీపరీక్ష ౨౮ అక్టోబరు నాడు జరుగును.

శ్రీరాజా రామమోహనరాయ వర్ధంతి

శ్రీ శ॥ ౨౭వ సెప్టెంబరు ౧౯౩౪ గురువారము సాయంత్రము ౬-౩౦గంటలకు సుల్తానుబజారు హనుమాన్ టేకిడి బ్రహ్మసమాజమందిరములో శ్రీరాజా రామమోహనరాయగారివర్ధంతి [illegible] యస్.సి. ఫెలిక్స్. యం.ఏ గారిఅధ్యక్షత్వమున జరుగనున్నది. శ్రీయుతి జే.యు చంద్రవార్కర్ యం.ఏ గారు, శ్రీరాజాగారిని గురించి యుపన్యసించనున్నారు.

నాయబుకొత్వాలుగారు

శ్రీయుత్. యస్. రెడ్డిగారు తమపదవియొక్క చార్జి గాఫ్ గారికియిచ్చినారు [illegible]దినములతరువాత అడ్డిగారు ఔరంగాబాదువెళ్లెదరు.

సరోజనీదేవిగారు

డాక్టరు యం. ఏ. నాయుడుగారు బెంగుళూరులో [illegible] చికిత్సచేయించుకొనివచ్చినారు. కనుక శ్రీసరోజనిదేవిగారిచ్చటికి త్వరలోవచ్చెదరని తెలియుచున్నది.

జవహరలాలువిడుదలకై హైకోర్టులో దరఖాస్తు

అలహాబాదు, సెప్టెంబరు ౨౭:—

‹‹పండితజవహరలాలు నెహ్రూగారిని యీమధ్య విడుదలచేసిరి గాన మరల విచారణ చేయకుండ జవహరలాలుగారిని అరెస్టుచేయుటకు వీలులేదు కావున పండిత నెహ్రూగారిని విడుదలచేయకోరెదను ఈ దరఖాస్తునుగూర్చి కోర్టువారు తీర్పుచెప్పువరకును మరల అరెస్టుచేయకుండ ఉత్తరువు చేయగోరెదను ఆయనభార్య ఆపాయస్థితిలోనున్నది›› అని క్రిమినలు ప్రొసీజరుకోడు ౪౯౧వ సెక్షన్ క్రింద నేడు అడ్వకేటు అగర్వాలాగారు అలహాబాదు హైకోర్టులో గొనతీసివేసి ఒకపౌరుడుగా స్వంతబాధ్యతమీద న్యాయమూర్తికి న్ని గారియొద్దట దరఖాస్తుపెట్టెను. గవర్నమెంటు అడ్వకేటు రాగానే దీనిని తీసుకొని రావలెనని న్యాయమూర్తి ఉద్యోగులకాజ్ఞాపించెను

జవహరలాలుగారి నీరసస్థితి

అలహాబాదు, సెప్టెంబరు ౧౫ —

శ్రీమతి కమలానెహ్రూగారు అస్వస్థతగానుండుటవలన కలిగిన సంతాపమువలననేమోగాని నెహ్రూగారు చాల నీరసముగా కనబడిరి. మాటకూడచాలసన్నగిల్లినది. మీ ఆరోగ్యముసరిగానున్నదా అని అడుగగా ‹‹నేను చాలఆరోగ్యముగానేయున్నాను. చెరసాలలో మాటాడుట కవసరములేదుగాన మాటధ్వని తగ్గియుండునుగాని సభలోనాలుగులాడనారంభించగానే ధ్వనిహెచ్చగలదు›› అని నెహ్రూగారు చమత్కారము గానుడివిరి

(ఆంధ్రపత్రిక)

అని, గాంధి ఒడంబడిక అను సరశయము కాదు మాలవ్యాగారి మాట

లాహోరు, సెప్టెంబరు ౨౩ —

పండిత మదనమోహనమాలవ్యాగారు నేను యిచట [illegible] సుండిరి శిక్కులు, హిందువులు జాతీయవాదులు మేమువేరుగ పంపిన రాయబారమును [illegible] పంజాబులో జాతీయపక్షము అభ్యర్థుల [illegible] గూర్చి వారితో చర్చించిరి [illegible] పూ, ఆము [illegible] నిర్ణయముగ నెంచ [illegible] ప్రభుత్వమువారు నిర్ణయించినదనియు, మరియు ఆందోళన ఎనినగాని అదిమారుటకు అవకాశముండెదరనియు మాలవ్యాగారు చర్చించుచుండు ప్రశ్నలకుత్తరువుగా దెల్పి గాంధి ఆని ఒడంబడికనుగూర్చి [illegible] అసాధ్యము కాదేమోనని సందేహము [illegible] అవకాశము [illegible] క్రొత్తదికావనియు వార్తలో గాంధిగారితో నాము సంప్రదించినవిషయము ననుసరించియే యున్నదనియు జెప్పి ఇప్పటికి బెంగాలు, బీహారు [illegible] సంయుక్త రాష్ట్రములు, పంజాబు, [illegible] రాష్ట్రములు సంఘములు [illegible] జాతీయపక్షము [illegible]

ప్రశ్న: ఇప్పుడైనను మీరు కాంగ్రెసువారితో [illegible] చెదరా?

పండితమాలవ్యా:—ఇప్పటికి జాతీయపక్ష అభ్యర్థులుగ [illegible] కాంగ్రెసువారి [illegible] యినను శ్వేతపత్రమును సాంప్రదాయక పరిష్కారము [illegible] ఎదిరించి సాధారణముగ కాంగ్రెసు [illegible] సేతువులు [illegible] పార్టీవారు బలపరచెదము

ఢిల్లీ స్థానమునకు తమపార్టీవారు యింకను ఎవ్వరు [illegible] యిుండలేదనియు, జాతీయపక్షము అభ్యర్థుల జాబితా కొద్దిరోజులలో ప్రకటింపబడగలదనియు తరువాత కాంగ్రెసువారితో సంప్రదించినపిమ్మట ఎవరిపై నభ్యర్థిత్వము ఉపసంహరించుకొనవలెనో యున్న వారిని వదలుకొందుమనియు మాలవ్యాగారు చెప్పిరి.

పార్టీ రద్దుచేయుదురా

వేరొకప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు సంపూర్ణానందగారు స్వరాజ్యపార్టీఅనుటకు బదులు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డని మార్పించుటకు కొంతవరకుతానే బాధ్యుడనని యంగీకరించిరి కాని బోర్డువారు కాంగ్రెసు విధానమునకు వ్యతిరేకముగ ప్రవర్తించుచున్నందున [illegible] ప్రయత్నించెనని. [illegible] కాంగ్రెసులో వర్కింగుకమిటీవారి తీర్మానమే అంగీకరించబడుచో తమపార్టీని రద్దుచేసికొనగలరాయని [illegible] అవిషయమును యిప్పుడు నిర్ణయింపజాలనని.

ఇండియాస్వరాజ్యము వచ్చురోజు

ఒక జ్యోతిష్కుని సూచన

బొంబాయి సెప్టెంబరు౨౧:—

వార్తాలో ఆగస్టు నెల ౭ వ తేది మొదలు ౧౪ వ తేది వరకు మహాత్ముడు ఉపవాసము చేయునని ధార్వారు జిల్లాలో [illegible] గ్రామస్థుడు జ్యోతిష్మార్తాండ శంకరశాస్త్రిగారు, అంతకుపూర్వమే భావిసూచన చేసియుండెను అతడిప్పుడు మన ప్రపంచరాజకీయములనుగూర్చి మరియొక భావిసూచనను చేసెను.

ఇంగ్లాండులో కన్సర్వేటివుల సంఖ్యయును బలమును చాల అధికముగను ఇప్పుడున్న జాతీయప్రభుత్వము తొలగిపోయి మరల పార్లమెంటు ఎన్నికలు జరుగవలసి వచ్చును. ఫ్రాన్సు దేశమునకును ఇంగ్లాండునకును బలమగు వర్గ ప్రాయభేదము కలుగును.

జర్మనిలో హిట్లరు అధికారమును పలుకుబడియును నింకను చాల అధికమగును గాని 1935 లో అతనికి చాల ప్రమాదస్థితి కలుగును.

ఇండియా

డెమోక్రటిక్ స్వరాజ్య పార్టీకిని లిబరలు పార్టీకిని పలుకుబడి చాల అధికమగును చాలమంది నాయకులు ఈరెండు పార్టీలలోను చేరుదురు.

౪ బొంబాయిలో జరుగనున్న కాంగ్రెసు మహాసభలో మాలవ్యాగారు నేర్పరచిన నేషనలిస్టు పార్టీకి మూలకమగు సిద్ధాంతమునుగూర్చి తీవ్రమగుచర్చ జరుగును అందువలన కాంగ్రెసులోని విభిన్నపక్షములలో నైకమత్యము కలుగును. కాంగ్రెసు క్రిందులో కొంతమార్పు కలుగును. పండిత జవహరలాలుగారు మున్నగు నాయకులు విడుదల చేయవలెనను తీర్మానము మహాసభలో వాదింపబడెను

౩ హిందువులును మహమ్మదీయులును రాజకీయములలో కలసి పనిచేసెదరు శ్వేతపత్రమువల్ల ప్రతికూలభావము నిండియాలో నింకను చాలఅధికమగును. అన్ని రాజకీయ పక్షములను గూడ శ్వేతపత్రమును బహిష్కరింతురు. కనుక బ్రిటిషు పార్లమెంటువారు శ్వేతపత్రమునుగూర్చి మరల నాలోచించెదరు [illegible] బ్రిటనుదేశమున లేబరు పార్టీవారును లిబరలుపార్టీవారును భారతీయులకు చాల సహాయము చేసెదరు

ఇప్పుడు ప్రధానమంత్రిగానున్న రామ్సే మెక్డొనల్డుగారు [illegible] ఇండియా [illegible] లార్డు విల్లింగ్డనుగారిని ఇండియాలోను బ్రిటనులోనుగూడ రాజకీయనాయకులు [illegible] గా నెంచెదరు గాని క్రొత్తరాజ్యాంగ విధానమును నిర్ణయించుటలో [illegible] చేసెదరు. దానివలన ఇండియాకు 1941 లో ఆధినివేశ స్వపరిపాలనము లభించును

ఈసంవత్సరము బొంబాయి [illegible] అనేకవిధముల [illegible] చాల ప్రాముఖ్యము కలుగును

[illegible]

జైలునుభవింపక దేశసేవకుడు

క్రొడు

కలకత్తా, సెప్టెంబరు ౨౨:—

సుప్రసిద్ధాంధ్ర ఆంధ్రప్రదేశమున [illegible] శ్రీయుత శరచ్చంద్ర బోసుగారు సెప్టెంబరు ౧౭ తారీఖున కలకత్తాలోని పత్రికాసంపాదకులకు నీక్రిందివిధముగ వ్రాసిరి.

‹‹మూడు సంవత్సరములు చెరసాలలోపొందిన యనుభవములను తలపోసినప్పుడు, కారాగారము నేర్పదగిన గుణపాఠము గనితముగనున్నదని నాకు తెలియుచున్నది. చెరసాలయందలి కష్టములను మనవారు అనుభవింపనిచో దేశసేవకులుగానుండి దేశమునకు [illegible] పనికిరాని మనదేశముయొక్క [illegible] నిశ్చయముగా చెప్పవచ్చును.››

మహాత్ముని వీడుకోలు

మహాత్ముడు కాంగ్రెసు అధ్వర్యమును వదలుకొనుటకు తరుణ మాసన్నమైనది. ఈ నిష్క్రమణము మహాత్మునకేకాక, కాంగ్రెసుకు గూడ మంచిదేయని మాఅభిప్రాయము. మహాత్ముడు ఇకముందు కాంగ్రెసుద్వారా చేయగలిగిన దేమియులేదు. కాంగ్రెసు సభ్యులకు మహాత్మునియందెంత భక్తియున్నను, వాని కార్యక్రమమునందు విశ్వాసము చాలవరకు క్షీణించియున్నదని ఒప్పుకొనక తప్పదు. అనుష్ఠాన లోపము హృదయ దౌర్బల్యముచే గలుగవచ్చును. కాని కాంగ్రెసులోని అనుష్ఠానలోపము హృదయ దౌర్బల్యముచే గలిగినదికాదు. అది కేవలము విశ్వాసరాహిత్యముచే జేకూరిన ఫలితము. రాట్నము చిరకాలము మిల్లులపోటికి నిలువగలదని నమ్మువారు చాలనరుదు. అహింసాపద్ధతి ప్రస్తుత మనివార్యమగుటచేగాని, లేనియెడల హింసాపద్ధతి దోషముకాదని వాదించువారే నూటికి తొంబదిమంది యని గట్టిగ జెప్పగలము. విద్యాధికులలో శాసన సభలపై మోహామువీడలేదు. సత్యాగ్రహముపై విశ్వాసము చలించినది. కాంగ్రెసులో క్రొత్తసిద్ధాంతములు క్రొత్త యూహాలు మొలకలెత్తినవి. విశ్వాసము లేని విషయములపై విశ్వాసమున్నట్లు ఎంతకాల మీ నటనము? క్రొత్తసిద్ధాంతముల కవకాశములేండ మహాత్ముని నాయకత్వము కొరకు స్వకీయాభిప్రాయముల నణచివేసికొనుటయు నెంతకాలము? మహాత్ముని నాయకత్వము మూలమున, కాంగ్రెసు అనుచరులలో రెండుదోషములు కలుగుచున్నవి. ఒకటికాపట్యము, రెండవది దాస్యము. ఈరెండువిషయములు మహాత్మునకు బాగుగ వ్యక్తములైనవి. కాంగ్రెసిక కాపట్యమునుండి, మనోదాస్యమునుండి తప్పించుకొనవలెననిన, గాంధిమహాత్ముని అధ్వర్యమునకు సెలవిప్పించుటే యుక్తము. అప్పుడు కాంగ్రెసు నిజముగ విశ్వసించిన కార్యక్రమమునందే నిమగ్నముకాగలదు. వ్యక్తిస్వాతంత్ర్యమునకును సంపూర్ణావకాశముండును. వటవృక్షముక్రింద చిన్న చెట్లు పెరుగజాలవు. మహాత్ముని అధ్వర్యమున్నంతకాలము, భక్తిచేతనో, భీతిచేతనో స్వకీయాభిప్రాయముల నణచివేసికొనుట సంభవించుచున్నది. ఈబాధను పడలేక యెందరెందరో, మహాత్ముని నిష్క్రమముకొరకెదురుచూచుచున్నారు. ఇప్పుడు వారువెడలుచున్నందుకు మనము భయపడవలసిన పనియేమి? మహాత్ముడు మనవరతులకు లోబడుమనిషికాడు. మనకు వానియెడల నెంతభక్తియున్నను, వానికార్యక్రమమునందు మనకు విశ్వాసములేదు. ఇక కలయికకుదురదు. ఇందెట్టిరాజీకిని స్థానములేదు. కపటనాటకమునకిక స్వస్తిచెప్పక తప్పదు. మహాత్ముడు వెడలినంతమాత్రమున, కాంగ్రెసు భగ్నమై చీలికలైపోవునని కాని, మహాత్ముడు నిష్ప్రయోజకుడగునని కాని భీతిల్లుటపొరపాటు. మహాత్ముడు తన కార్యక్రమమునందు సంపూర్ణ విశ్వాసముగల కొలదిసత్యాగ్రహులను ఒక సమితిగ సమకూర్చుకొని, ప్రస్తుతమున్నదానికంటె నతితీవ్రముగ, ద్విగుణోత్సాహముతో గొనసాగింపగలడు. కాంగ్రెసును మహాత్మునియెడల భక్తియను ఆటంకమునుండితప్పించుకొని తననిజపథమున స్వేచ్ఛగ నడువగలదు. ఇందు పరస్పర వైరధ్యమేమియు లేదు పైగ నుభయులకును శ్రేయస్కరము. రేపు బొంబాయి కాంగ్రెసు మహాత్మునకు వీడుకోలువు సలిపి వాని యాశీర్వాదమును బడయుగాక! కాంగ్రెసును మహాత్ముని సత్యాగ్రహమునకు దిగ్విజయము సిద్ధించునట్లు దీవించునుగాక!

[కృష్ణాపత్రిక.]

తిండిలేనివారిని రైలునుండి దింపుట

కుష్టియా, సెప్టెంబరు ౨౮:—

వరదలవలన నష్టపడిన ప్రదేశమునుండి బోగన ౩౦౦ మంది గ్రామస్థులు కుష్టియాలోనున్న సబ్ డివిజనల్ ఆఫీసరువద్దకుపోయి తమదేశస్థితి తెలుపుకొనిన తిండికొరకున్న వారని గంపెడాశతో కుష్టియాకుపోవు రైలెక్కగా స్టేషనధికారులు వారిని క్రిందదింపి తరిమివేసిరి.

వారినిచూడగా నెన్నాళ్లనుండియో అన్నములేక కృశించుకొనిపోయి యుండెను.

ప్రఫుల్ల ఘోషుగారి యీత ప్రదర్శనములు

మైమెన్ సింగు, సెప్టెంబరు ౨౮:—

౧౧ ఏండ్ల బాలికయగు కుమారి జ్యోతికాఘోషతో కలసి ప్రపంచములోనెల్ల ఈతలో నిపుణులగు ప్రఫుల్ల ఘోషుగారు నిన్న ఇచ్చటికి వచ్చిరి.

నిన్న సాయంత్రము ౫ గంటలకు కాలేజి చెరువులో దూకి నేటి సాయంత్రం ౫ గంటలవరకు సంకెళ్లువేయబడిన చేతులతో ఈదుచుండును. అప్పటికి ౨౪ గంటలు పూర్తియగును.

౨౧ ఏండ్ల శిష్యురాలు జ్యోతికాఘోష వారితోనే చెరువులో మహాత్తుగా దూకి చూపరులను మెచ్చుటగొలిపెను. చేతులకు సంకెళ్లతో గంటసేపీదెను.

సామ్రాజ్య గ్రంథాలయ సంఘ సమావేశము

సిమ్లా, సెప్టెంబరు ౨౮:—

భారతప్రభుత్వ విద్యాశాఖ కమీషనరు సర్ జార్జి అండర్సన్ గారు రేపు బయలుదేరి కలకత్తాకు పోదురు. అక్కడినుండి డార్జిలింగువెళ్లి, సెప్టెంబరు ౩౦ వ తేదిని అక్కడ జరుగనున్న సామ్రాజ్య గ్రంథాలయసంఘ సమావేశమునకు హాజరగుదురు. అక్టోబరు ౯ తేదికి సిమ్లా మరలివత్తురు.



కడపటి వార్తలు



కాంగ్రెసు నాయకత్వమును వదలుకొన నాలోచించుచున్న గాంధిమహాత్ముడు.

ఇందూరు రైతులకు మాఫీలు

ఘనతవహించినమహారాజా యశ్వంతరావుహోల్కారుగారి ౨౬వ జన్మదినోత్సవము ఈ సెప్టెంబరునెల ౧౧వ తారీఖున అతివైభవముతో జరిగెను. ఉదయము ప్రధానమందిరమునకెరిగిన బహిరంగసభలో ప్రజలు మహారాజాగారిని స్తోత్రముచేయుచు ఉపన్యాసములనిచ్చి యానందించిరి.

ఆ దినం సాయంకాలము దర్బారులో మహారాజాగారు రూ. ౪౦౦౦౦ ల వరకు భూమిశిస్తులను మాఫీచేయునట్లు ప్రకటించిరి.

జపానులో ఘోరమగు తుఫాను

జపానుదేశము భూకంపములకును, అగ్ని పర్వతముల విస్ఫోటనములకును, తుఫానులకును పలుమారు గురియగుచున్నది. యీకష్టపరంపరలకు ప్రతిపర్యాయము జపాను దేశీయులు అప్రతిమధైర్యముతో నెదుర్కొని కోలుకొనుచున్నారు. ఇప్పుడిట్టి పరీక్షాసమయము తిరిగివచ్చినది.

౧౯౩౪ సెప్టెంబరు ౨౧వ తారీఖున అత్యంత తీవ్రతరమగు తుఫాను చెలరేగినది. ఇది మొట్టమొదలు షిక్కోకు ద్వీపములో ప్రారంభమైనది. అచ్చటినుండి ఒసాకా పట్టణమునకును, తరువాత టోకియో పట్టణమునకును ప్రాకినది. అపిదప జపాను సముద్రమునకు పారినది. అపిదప జపాను సముద్రమునకు వ్యాపించెను. మార్గమంతయు పడిపోయిన వృక్షములతో నిండిపోయెను. టెలిగ్రాపు స్తంభములు కూలిపోయినవి. ఇండ్లుకూలిపోయినవి, గాలికి కొన్ని కొట్టుకొనిపోయినవి, అనేకవిమానములు పాడయిపోయినవి. విద్యుచ్ఛక్తి యంత్రములు సరిగా నడుపకపోవుటచే వార్తాపత్రికల ప్రకటనము ఆపుచేయబడెను.

ఒసాకాపట్టణములో ౭౭౭మంది మరణించిరి, ౩౦౫౦ మంది క్షతగాత్రులయ్యిరి. ౩౯౫౯ గృహములు నాశనమయినవి, ఇందు ౧౨౫ పాఠశాల భవనములు కలవు.

టోక్యోపట్టణములో ౧౦౪గురు మరణించిరి. ౩౦౭గురు క్షతగాత్రులయ్యిరి. ౧౫౭౯ గృహములు నాశనమయినవి. ౪౦౩ పాఠశాలాభవనములు కలవు.

క్యోటోపట్టణములో 33గురు మరణించిరి చాలమంది గాయపడిరి (లెక్క తెలియుటలేదు) ౧౧౧౪ గృహములు నాశనమయినవి. ఇందు ౭ పాఠశాలలు కలవు.

ఇంక నితరచోట్ల ౭౦మంది మరణించిరి ౩౦౦ మంది క్షతగాత్రులయ్యిరి ౧౪౦౦ గృహములు నాశనమయినవి. ఇందు ౭ పాఠశాలా భవనములు కలవు.

మధ్యరాష్ట్రమునకు గవర్నరుకు ఋణవిముక్తి పంచాయతీ బోర్డు

రైతుల విజ్ఞాపన

నాగపురము సెప్టెంబరు ౨౭—

బేటుల్ జిల్లాయందలి ౩౦౦౦ కర్షకులు గవర్నరుగారికి విజ్ఞాపనము నావించుచు ఋణవిముక్తి తక్షణమే యేర్పరుపవలసిన యావశ్యకతను స్పష్టపరచుచున్నారు. గతమూడు సంవత్సరములనుండియు పంటలుపండకపోవుటవలన తమ ప్రాంతములో రయితులుపడుచున్న యిబ్బందులు విజ్ఞాపనమునందు తెలుపబడినవి. తాము బాకీయున్న మొత్తములను కోర్టులద్వారా రాబట్టుటకు ఋణదాతలు చేయుచున్న ప్రయత్నములను విజ్ఞాపనము తెలుపుచున్నది. పెద్దలుసంపాదించినయిండ్లు, వాకిండ్లు ఋణదాతలచర్యలవలన పోవుస్థితియేర్పడినదని విజ్ఞాపకులు తెలుపుచు ఈమనస్థితినిబాపి రయితులయిండ్లువాకిళ్లు నిలుపుటకై తక్షణము ప్రభుత్వమువారు చర్యగైకొనుట యవసరమని కోరుచున్నారు. యీవిషయమును అధికారులు ఆలోచించుచున్నారనియు, తగుచర్య గైకొనబడునని యు తెలియుచున్నది.

మర్మస్థలముపై కొట్టినందున మృత్యువు

షికారుపురం సెప్టెంబరు ౧౯—

చదరంగము నాడుచుండిన యువకులలో నొకడు అధిక్రోధముతో మరియొకని మర్మస్థలమునందు కొట్టుటవలన ఆ యువకుడు వెంటనే మరణించెను. షికారుపురమునకు రెండు మైళ్ల దూరమున గాజీమిహారీ యను గ్రామమునకలదు. అందు కొందరు యువకులు చదరంగమునాడుచుండిరి ఆటలో జగడము వచ్చినందున తీవ్రమనస్తాపముకలిగి కొట్లాటజరిగినది. అందులో నొకసిక్కు యువకుడు లేచివచ్చి ఒక హిందూ యువకుని ఒడిసెరుంగలిగిన కోపముతో మర్మస్థలమున ఎగిరితన్నెను. హిందూ యువకుడు తెలివితప్పి క్రిందపడి మృతినొందెను. ఆసిక్కు యువకుడు పోలీసుహవాలాలోనున్నాడు. చనిపోయిన యువకుడును, నేరస్థుడును మేనత్త, మేనమామ బిడ్డలనియు తెలియుచున్నది.

డెమాక్రటిక్ స్వరాజ్యపక్షము

మాలవ్యాకు తోడ్పడ నిశ్చయించుట

బొంబాయి సెప్టెంబరు ౨౭—

ఎన్. సి. కేల్కారుగారి అధ్యక్షతను సర్దారుగృహమున నేడు డెమాక్రటిక్ స్వరాజ్యపక్షప్రత్యేకసభ జరిగినది దిగువతీర్మానించబడెను.

1. కాంగ్రెసు జాతీయపక్షముతో పొందిక పరిష్కారము, శ్వేతపత్రము నిరాకరించుటకు యీపక్షమువారు తోడ్పడ నిశ్చయించిరి. 2. శాసనసభను బహిష్కరించుట ని...

...వదయోగము కాంగ్రెసువారు తిరస్కరించినందున సంతసించిరి. 4. కాంగ్రెసు సభ్యత్వమునకు మహాత్మాగాంధిగారు సూచించిన షరతులు అనుకరణీయములు కావు. కాంగ్రెసులో నిరాకరింపబడవలెనని కోరుచున్నారు.

శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ విడుదల

బొంబాయి, సెప్టెంబరు ౨౭—

మదరాసుకు చేరువనున్న వెల్లూరులో స్త్రీల చెరసాలనుండి శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయగారిని వదలిరి ఆమెకు శిక్షాకాలమింకను పూర్తికాలేదుగాని ఆమె ఆరోగ్యము సరిగా లేనందున వదలివేసిరని వెల్లూరునుండి తంతివార్త వచ్చినది.

సంస్థాన వార్తలు

తిరువాన్కూరులో పత్రికా నిషేధము

తిరువాన్కూరు పీనల్కోడ్ సెక్షన్ ౧౨౩ క్రింద తిరువాన్కూరు ప్రభుత్వమువారు „ఫ్యూచర్-ఇ-అఫ్ఘన్" అను పత్రికను నిషేధించినారు. పెషావరులో ముద్రింపబడియున్నను పతేపత్రికయొక్క ప్రతులను నెవ్వరును సంస్థానములోనికి తీసికొనిరారాదు. సంస్థానములో నెచ్చటనైనను ప్రతులున్నచో నెవ్వరును వానిని వెలుపలికి తీసికొనిపోగూడదు

తిరువాన్కూరులో నిప్పుపెట్టెలఆజ్ఞ

తిరువాన్కూరు నిప్పుపెట్టెల సుంకపు ఆజ్ఞక్రింద 1934 సం॥ సెప్టెంబరు 14 తారీఖునుండియు లైసెన్సులేనివారి కెవ్వరికిని కట్టబడ్డలు గాని (స్ప్లింట్సు) పయిన వేయు యతుకులు గాని (వీనీర్సు) సప్లయి చేయరాదని ప్రభుత్వమువారు ఉత్తరువులు జారీచేసిరి ఈ క్రింది షరతులపై పార్కిశామికులు బద్దులను, పయినవేసిన యతుకులను సప్లయి చేయవచ్చును

దానిని యెవ్వరికైనను సప్లయి చేసినచో యెన్నిటిని సప్లయిచేసిరో తెలుపుపత్రమును పారిశ్రామికులు యివ్వవలెను.

పత్రములో నిర్దేశింపబడిన కొయ్యలనుండి యెన్ని పెట్టెలు చేయబడినవో తెలుపుచు నాపత్రము నిప్పుపెట్టెల కార్ఖానా యజమానికి తిరిగి పంపవలెను

ఈపత్రము యక్సైజు సబ్ఇన్స్పెక్టరుపై హోదాగలవారి కందరికిని ఎప్పుడుబడితే నప్పుడు చూపవలెను ఎట్టి స్యాములుగల రిజిష్టరు ప్రతిఫాక్టరీలోను ఉంచబడవలెను, వానిని సబ్ఇన్స్పెక్టరుకంటె పయి యధికారులు యిష్టమువచ్చినప్పుడు తనఖీచేయవచ్చును

కపుర్తల ప్రభుత్వమునకు హిందువుల సవాలు

కపుర్తలా సెప్టెంబరు ౨౩

కపుర్తలాకేంద్ర హిందూసభ కార్యసంఘ సమావేశము, ఎల్. అర్జునదాసు గారి అధ్యక్షతను సమావేశమై క్రింది తీర్మానములను గావించిరి

౧. ఆక్రమముగా ౫ గురు సుప్రసిద్ధ హిందూనాయకుల నరెస్టుచేయుట. ఏ పాపమెరుగని స్త్రీలపయినను బాలురపయినను లాఠీచార్జిచేయుట అన్యాయమని యీసభవారు నిరసించుచున్నారు ఇటువంటి కూరచర్యవిధానము మాని నచో సంస్థానములో నన్నిపక్షములవారును కలిసి, తన్నివారణార్థము సర్వాంగమోటముగా నేదైన చేయవలసియుండును. ఆ అంతటికిని ప్రభుత్వమువారే బాధ్యులైయుందురు.

౨ ఫగ్వారాలో లాఠీచార్జిగురించి చేసిన ప్రకటనలలో ప్రభుత్వమువారిచ్చిన జగిరియుంనెలేశము ప్రకటించిరి ఫగ్వారాలో లాఠీచార్జి జరిగినది సత్యమని మేము ఋజువుచేయుచున్నాము. ఇంకను ప్రభుత్వమువారా సమాధానము చెప్పుటకే సంసిద్ధులైయున్నయెడల ధైర్యముగా నిజానిజములు కనుగొనుటకొక విచారణసంఘమును నియమింపవలెనని కోరుచున్నాము. ఆసంఘములో అధికారులు అనధికారులు కూడ నుండవలెను.

నిజాంప్రభుత్వముపై ఆర్యసమాజీయులు సత్యాగ్రహము చేయనుండుట

అహమదాబాదు, సెప్టెంబరు 24—

సంస్థానపు టెల్లలలోనికి రాగూడదని ఆర్యసమాజికులకు హైదరాబాదు ప్రభుత్వము గావించిన ఉత్తరువునుగూర్చి చేసిన విన్నపమునకు అసంతృప్తికరమైన జవాబు హైదరాబాదులోని అధికారులు యిచ్చినందున యిచ్చటి ఆర్యసమాజమువారు సత్యాగ్రహమును శీఘ్రములో సలుపుటకు నిశ్చయించిరి. (అ. ప్రె.)

మంత్రముచే పాముకాటు కుదిర్చినవారికి రూ ౧౦ వేలు

లాహోరు, సెప్టెంబరు ౨౩

తమకు మంత్రములలో నమ్మకములేదని చెప్పుచు మంత్రములచే నెవ్వరైనను సర్పదష్టమగు వానరమును కుదుర్చినచో ౧౦ వేల రూపాయిలు బహుమాన మిచ్చెదమని బొంబాయియందలి హాఫ్కైన్ ఇన్స్టిట్యూటువారు పత్రికలలో ప్రచురించియుండిరి, ఈసవాలును లాహోరు మోచీగేటువద్ద నివసించు మహమ్మదుషాఫీ యనునతడు అంగీకరించుచున్నాడు. హాఫ్కైన్ ఇన్స్టిట్యూటువారు సవాలుచేసినమాట నిజమేయైనచో తాను బొంబాయివెళ్లి కోరానునుండి మంత్రములు చదివి సర్పదష్టమైన వానరమును కుదుర్చెదనని అసోసియేటెడు ప్రెస్సువారికి మహమ్మదు షాఫిగారు చెప్పిరి

మరల విదేశములకు బంగారు ఎగుమతి

బొంబాయి సెప్టెంబరు ౨౭

మూడువారములనుండి ఆగిపోయిన బంగారు ఎగుమతి తిరిగి ఈవారము ప్రారంభమయ్యెను. యీవారములో అంతగా హెచ్చుగాలేదనవచ్చునుగాని, అమెరికాకు గాని ౨౬,౨౯,౮౫౩ రూపాయల విలువగల బంగారుకడ్డీలు ఎగుమతిచేయబడెను. ఇంగ్లదేశము బంగారు ప్రమాణమును మానుకొనినప్పటినుండియు నిప్పటివరకు ౧౯౭,౫౫,౭౨,౫౦౪ కోట్ల రూపాయల బంగారము ఎగుమతి చేయబడెను.

కాంగ్రెసు అధ్యక్షునకు స్పెషలు ట్రెయిను

బొంబాయి, సెప్టెంబరు ౨౭:...

కల్యాణుస్టేషనునుండి విక్టోరియా టెర్మినసు రైలుస్టేషనుకు కాంగ్రెసు మహాసభాధ్యక్షుని స్పెషలు ట్రెయినులో తీసికొనివెళ్లుటకు సన్మాన సంఘమువారు ప్రయత్నించుచున్నారు.

హారవిలాస శారదాగారు అతిబాల్య వివాహమునకు వెళ్లలేదు

మదరాసు, సెప్టెంబరు ౨౯—

శారదాచట్టమునకు కారకులైన హారవిలాసశారదాగారు కృష్ణను సంస్థానమునందు ౧౧ సంవత్సరముల యీడుగల తన మేనకోడలి వివాహమును జరిపించిరని విశేషముగ గుజరాతీ వారిపత్రికలలో ప్రకటింపబడెను. ఈవార్త ఆంధ్రపత్రికలలోగూడ ప్రకటింపబడెను. ఇదియసత్యమని హారవిలాస శారదాగారే తమకువ్రాసిరని సి. జి. జగన్నాథదాసుగారు (రిటైర్డుమింటు సుపరింటెండెంటు) నేడు మరల ఆంధ్రపత్రికకు వ్రాసిరి

తెలుగు జిల్లాలలో ఎన్నికలకై సనాతనుల ప్రచారము

గుంటూరు, సెప్టెంబరు ౨౫—

భారతశాసనసభ ఎన్నికలసందర్భమున తెలుగుజిల్లాలలో సనాతనులతరపున తీవ్రప్రచారము సాగించుటకుగాను రాజా వి. హరిమాను జి. కృష్ణమాచార్యులు ... గారు ...వ తేది విజయవాడ, తెనాలి, ఆంధ్రస్వామ్య పట్టణములందు ప్రచారము సాగించ నిశ్చయించినారు.

వింతలు, విశేషములు

కోడిపిల్లల ఈకలతో గుండీలు

అమెరికాలో కొన్ని కర్మాగారములలో కోడిపిల్లల ఈకలతో గుండీలను, ఫౌంటెను పెన్నులను, యితరాభరణములను చేయుచున్నారట. ఈప్రకారముగా కొందలు పెట్టినచో భగవత్సృష్టియందలి ప్రతివస్తువును ఉపయోగించిన మానవుడు తన తెలివితో శ్రమతో ఎట్లుతన సంపదను దేశసంపదను వృద్ధిచేయ వీలగునో చూడుడు! మనదేశమువారు ఇట్టివిషయముల పెన్నిటినో గమనించిననే గాని మనము స్వతంత్రులముగ నుండజాలము.

అధికారులందరు పెండ్లి జేసికొనవలెను

ప్రభుత్వాజ్ఞ

అనేక మాసముల క్రిందట ఇటలీదేశమున ప్రస్తుతము సర్వాధికారియగు సైనార్ ముసోలినిగారు ఉద్యోగులందరును వివాహమాడ వలయునని కఠినశాసనము చేసియుండిరి. ఆ వేళను అధికారులు వెంటనే గుంపులుగుంపులుగా పెండ్లిజేసికొనిరిగాని పెండ్లిలో, టాన్సు, విగ్నే కనుక కొంత తృప్తి సంపాదించుకొనుచున్నను. కర్మములు రాకుండునట్లు పాశ్చాత్యదేశములలో అనేకరకముల మందులు కని పెట్టబడి ఉపయోగించబడుచున్నవి. ఈ మధ్య ఈ మందులు మనదేశమునకూడ అమ్ముడు పెట్టినవి వెండి. ఇట్టికొన్ని సంవత్సరములుగ అందరును సంతానవిరోధము నవలంబించుటచే యూరోపు అనేకదేశములయందు జనసంఖ్య అలవేగమున తగ్గుచున్నది. ఇపుడు ప్రపంచమంతయు అతిరాజకీయ పోటీలచేతనేమి ఏమాటనో ఎప్పుడు యుద్ధము వచ్చునోయనుభయము వ్యాపించియుండుటచే ప్రతియొకడు దేశము తనదేశమును బద్ధబలములనుగ చేసికొనుటకు యత్నించుచున్నది. జనసంఖ్య తగ్గుటవలన సేనలలో చేర్చుకొనుటకు మనుష్యులు దొరకక ప్రభుత్వములకు కష్టముగు మున్నది ఇట్టిదేశములు ప్రోత్సాహము ఇటలీలోకూడ ఇట్టికష్టమేర్పడుటచే పెండ్లి తొందరపడు అదేశపుప్రభుత్వము ప్రభుత్వముపంచితములు కొలువులుగ తప్పక వివాహము చేసికొనవలయునని శాసించబడినది

గుండెకొట్టని స్త్రీ బ్రతుకుట

మెక్సికో నగరములో ఒక స్త్రీకి ఎడమ గుండెలో పోటు పొడిచిరి. ఆమెను మూర్ఛపోయి వెంటనే ఆసుపత్రికి తీసికొనిపోయిరి. అక్కడ డాక్టర్లు పరీక్షింపగా కత్తి గుండెను కొనిపోయినట్లుగ నుండెను. ఆమె బ్రతుకుననుకోలేదు. డాక్టర్లు కడుపటియత్నముగా ఆమెకు నయము చేసిరి. ఆమె క్రమముగ యథాపూర్వారోగ్యమును పొందినది. ఇది అందరికిని ఆశ్చర్యము కల్గించినది

హైకోర్టువారిని ధిక్కరించిన సర్కారు అధికారి

ఇటీవల బొంబాయి మ్యునిసిపల్ కార్పొరేషను వారివద్ద నుండి ఉద్యోగులకు చెందిన సొమ్మును వారికి వాపసు చేయవలసినదని బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు ఉత్తరువు చేసియుండిరి. ఆ సొమ్మును ఎక్కడికి పంపవలెనో తెలుపవలెనని కోరుచు చెప్పబడెను. కాని ఆ సొమ్మును హైకోర్టువారి ఉత్తరువును కొంచెమైనను లక్ష్యము చేయక ఆ సొమ్మును వాపసు చేయుటకు గ్యారంటీ నివ్వలేదు. హైకోర్టువారు చెప్పినప్రకారము సొమ్మును వాపసు చేయనిరాకరించెను. హైకోర్టువారు ఆసొమ్మును వాపసుచేయవలసినదని తెలిపియుండిరి. కమీషనరు ఆ ఉత్తరువును విరుద్ధము" అని తీర్పుచెప్పెను కమీషనరు యిట్లు చేయకూడదని హెచ్చరిక చేయుటయేగాక అర్జీదారులకు ఖర్చులను సమర్పించుకొనవలసినదిగను, పూర్వముచేసిన సొమ్మును వడ్డీతో సహా యిచ్చుకొనవలసినదిగను నాజ్ఞాపించిరి.

రక్తవర్షముయొక్క రహస్యము

ఇదివరకు కొన్ని పర్యాయములు గోలకొండపత్రికలో కొన్ని చోట్ల రక్తవర్షము కురిసినట్లు కొన్ని వార్తలు ప్రకటింపబడియుండెనుగదా. ఇప్పుడు యిటువంటి వార్తలు ప్రాస్పెక్ట పత్రిక ఏమందురు... ఎడారి నుండి ... కొట్టుకొని పోబడుటచే ఆ రక్త వర్షమేర్పడుచున్నది. ... ఆ పటివర్షము దేశమంతటను ౧౦౦౦౦ ... కనిపించెను.

హాస్యలత

[సంపాదకుడు]

ఉపాధ్యాయుడు—భూమి గుండ్రముగా ఉన్నదని ఒక ప్రమాణము చెప్పుము.

పిల్లవాడు—విశ్వకోశముపైన చీమనువిడిచితే మట్టుపడక అక్కడికే వచ్చుచుండి. కనుక భూమికూడ ఇట్లే గుండ్రముగా నున్నది.

*   *   *   *

తండ్రి—కొండపై బజారులో ఎందుకు పారవేసినావు?

కొడుకు—మళ్లీవచ్చినపుడు తీసుకపోదామని.

*   *   *   *

ప్రకటన.

యిందుమూలముగా మీకు తెలియజేయునది యేమనగా జ. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటెటివ్, సికింద్రాబాద్. వారిని కంపెనీ సర్వీసునుంచి ౧౯-౭-౩౮ నుంచి తీసివేయడమైనది. గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటకాని చేయకూడదు.

బి. నరసింహం,
మేనేజరు.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు.
ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది.
ప్రకటనరేట్ల వివరములకు:— „మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy